అధికారులతో సమీక్షిస్తున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

మహిళల ఆర్థికాభివృద్ధికి డెయిరీల ఏర్పాటు

అధికారుల సమీక్షలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

వరంగల్, ఏప్రిల్ 15: గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా డెయిరీల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. వరంగల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి పరకాల నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షించారు. వరంగల్ 15, 16, 17వ డివిజన్లలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ముల్కనూరు డెయిరీ తరహాలో పరకాల నియోజవర్గంలోని గీసుగొండ మండలం వంచనగిరితోపాటు దామెర మండలకేంద్రంలో రెండు డెయిరీలు ఏర్పాటు చేసేందుకు స్థలాలు గుర్తించామని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామీణ ప్రాంతాల మహిళా సంఘాలు పాలు ఉత్పత్తి చేసి పట్టణాల్లో మహిళా సంఘాలు మార్కెటింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో నాలుగు డివిజన్లను ఎంపిక చేసి డివిజన్‌కు 35 గృహాలను ప్రణాళికాబద్ధంగా సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బల్దియా పరిధిలోని ధర్మారం, గొర్రెకుంట, గాడిపల్లిలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు. 16, 17 డివిజన్లలో నిర్మించనున్న ఎస్‌టీపీల కోసం స్థలాలు సేకరించాలన్నారు. సమీక్షలో హనుమకొండ డీఆర్డీవో మేన శ్రీను, వరంగల్ డీఆర్డీవో కౌసల్యాదేవి, బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీపీ రవీందర్ రాడేకర్, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, కార్యదర్శి అలివేలు, డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, డీఎంసీ రజిత, టీఎంసీ రమేశ్ పాల్గొన్నారు.

యూ విన్ పోర్టల్ వినియోగంపై శిక్షణ

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 15: సాధారణ, రోగ నిరోధక టీకాలు వేసుకోని చిన్నారులు, గర్భిణులను గుర్తించి టీకాలు వేయడంతోపాటు వారి వివరాలు నమోదు చేసే యూ విన్ పోర్టల్ వినియోగంపై వైద్య సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఫార్మాసిస్టులు, సూపర్‌వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో మాతాశిశు ఆరోగ్య రక్షణ చర్యలు పూర్తిస్థాయి నిర్వహించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. సాధారణ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో టీకాలు వేసుకోని చిన్నారులు, గర్భిణులను గుర్తించి టీకాలు ఇవ్వడంతోపాటు వారి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. నెలలో వారంపాటు మూడు నెలలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడత ఏప్రిల్ 21నుంచి 28వ తేదీ వరకు, రెండో విడత మే 21 నుంచి 28 వరకు, మూడో విడత జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు స్పెషల్ వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. కొవిడ్ వ్యాక్సినేషన్ వివరాలు నమోదు చేసిన మాదిరిగానే ఈ యూ విన్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

CHANGE OF NAME
★I, PENDLI SHIVA REDDY S/o RAVINDER REDDY (New Name) H.No. 2-58, Seetharampur, Oorugonda VIllage, Damera Mdl, Hanumakonda Dist-506342, T.G. have Changed my name from PENDLI SHIVA RAMAKRISHNA to PENDLI SHIVA REDDY (New Name) S/o RAVINDER REDDY for all Purposes.
NTW-000

CHANGE OF NAME
★I, the undersigned GAI NARAYANA (New Name), previously called GAYYI NARAYANA (Old Name), and residing at H. No. 2-7-454, Excise Colony, Waddepally, Hanamkonda, Hanumakonda District-506370, T.G, India, and solemnly declare.
NTW-17565

CHANGE OF NAME
★I, the undersigned GAI NARESH BABU (New Name), previously called GAYYI NARESH BABU (Old Name), and residing at H. No. 2-7-454, Excise Colony, Waddepally, Hanamkonda, Hanumakonda District - 506370, T.G, India, and solemnly declare.
NTW-17566

CHANGE OF NAME
★I, the undersigned GAI SULOCHANA (New Name), previously called GAYYI SULUOCHANA (Old Name), and residing at H. No. 2-7-454, Excise Colony, Waddepally, Hanamkonda, Hanumakonda District - 506370, T.G, India, and solemnly declare.
NTW-17567

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహాసభకు భారీగా తరలిరావాలి

- కేసీఆర్ సర్కార్ అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించాలి
- సన్నాహక సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకుల పిలుపు

నర్సంపేట: గురిజాలలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట/ఖానాపురం, ఏప్రిల్ 15: బీఆర్ఎస్ 25 ఏళ్ల ఆవిర్భావ మహాసభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ నర్సంపేట మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని గురిజాల, చిన్న గురిజాల, గుర్రాలగండిరాజపల్లి గ్రామాల్లో మంగళవారం రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించ తలపెట్టిన సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో రెండు పర్యాయాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, గజ్జి వెంకటేశ్వర్లు, కటకం కుమారస్వామి, మర్ద నర్సింహరాములును సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోటూరి రవి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మాతె జయపాల్‌రెడ్డి, కొడారి రవన్న, మాతె పద్మనాభ రెడ్డి, తాళ్లపల్లి రాంప్రసాద్, మచ్చిక నర్సయ్యగౌడ్, కడారి కుమారస్వామి, గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, నాయకులు పాల్గొన్నారు. అలాగే, ఖానాపురం మండలంలోని చిలుకమ్మతండా, కీర్యతండాలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఎల్కతుర్తి సభకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని పార్టీ సీనియర్ నేత గుగులోత్ రామస్వామీనాయక్ పిలుపునిచ్చారు. సమావేశంలో అన్నమనేని దేవేందర్‌రావు, హత్య, రాజు, ఉపేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఖానాపురం: కీర్యతండాలో మాట్లాడుతున్న రామస్వామీనాయక్

రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

నల్లబెల్లి/నెక్కొండ: ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, బీఆర్ఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి పిలుపునిచ్చారు. మండలంలోని ముచ్చింపుల, దస్తగిరిపల్లి, ధర్మారావుపల్లిలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ బానోత్ హరినాథ్, గందె శ్రీనివాస్‌గుప్తా, ప్యాక్స్ వైస్ చైర్మన్ మోహన్‌రావు, ప్యాక్స్ డైరెక్టర్ మంద రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ రాజారాం, తిప్పని రవీందర్ పాల్గొన్నారు. నెక్కొండ మండలంలోని పనికర, దీక్షకుంట, ముదిగొండ, సీతారాంపురం, చంద్రుగొండలో రజతోత్సవ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, మాజీ ఎంపీపీ రమేశ్‌నాయక్ మాట్లాడుతూ రజతోత్సవ సభకు ఇంటిల్లిపాది తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్కూరి నరేందర్‌రెడ్డి, ఓంకార్, రంగారెడ్డి, ధర్మారెడ్డి, చెవ్వ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

భూ భారతి చట్టంపై అవగాహన కల్పించాలి

తహసీల్దార్లతో కలెక్టర్ సత్యశారద సమీక్ష

తహసీల్దార్లతో సమీక్షిస్తున్న కలెక్టర్ సత్యశారద

వరంగల్, ఏప్రిల్ 15: భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సత్యశారద తహసీల్దార్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆమె తహసీల్దార్లతో సమీక్షించారు. ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలకేంద్రంలో భూ భారతి కొత్త రెవెన్యూ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ లైన్ నంబర్ 040 29313999 డిస్ప్లే చేయాలని ఆదేశించారు. ప్రజల సందేహాల నివృత్తి, సూచనలు, సలహాలు అందజేయాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, నర్సంపేట ఉమారాణి పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను అరికడుతాం

జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టి రైతులు నష్టపోకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సత్యశారద అన్నారు. శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల కంపెనీల ప్రతినిధులు, డీలర్లతో ఆమె సమీక్షించారు. నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుల మందులు విక్రయిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి డీలర్ లైసెన్స్ వివరాలు ప్రదర్శించాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు విధిగా రసీదు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ, పోలీస్, టాస్క్‌ఫోర్స్ అధికారులు సమన్వయంతో జిల్లాలో నకిలీ విత్తనాల రవాణాను అరికట్టాలన్నారు. సమీక్షలో డీసీపీ అంకితకుమార్, ఎరువులు, విత్తనాల డీలర్ల సంఘం అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు, ఏసీపీ కిరణ్‌కుమార్, వ్యవసాయ శాఖ సంచాలకుడు తిరుపతి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

వేసవిలో ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఎంపీడీవోలతో వేసవిలో తాగునీటి ఎద్దడి, ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షించారు. ఏప్రిల్ 30 నుంచి మే 31 వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే, నియోజకవర్గాల వారీగా ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను మండలస్థాయి అధికారులు స్క్రూటినీ చేసి అధికారులకు అందజేయాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, సీఈవో రాంరెడ్డి, ఎస్ఈ కరుణాకర్, ఎంపీడీవోలు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్యాయత్నం

వరంగల్‌చౌరస్తా, ఏప్రిల్ 15: కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ పోతననగర్‌లో నివాసముంటున్న సింగారపు రాజేశ్(33) తన భార్య విజయతో కలహాల కారణంగా విడిగా ఉంటున్నారు. ఇటీవల విజయ ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ప్రాథమిక విచారణకు హాజరు కావాలని పోలీసులు సూచించారు. మనస్తాపానికి గురైన రాజేశ్ తన ఆత్మహత్యతకు భార్య విజయ, అత్త ప్రమీల, బావమరిది అరూరి వినయ్, మరదలు జ్యోతి కారణమని ఫోన్‌లో రికార్డింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అనంతరం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు వెంటనే గది తలుపులు పగులగొట్టి రాజేశ్‌ను ఎంజీఎం దవాఖానకు తరలించారు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు మట్టెవాడ పోలీసులు తెలిపారు.

సీకేఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ధర్మారెడ్డి

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 15: వరంగల్ దేశాయిపేటలోని సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్(ఎఫ్ఏసీ)గా డాక్టర్ ఎ.ధర్మారెడ్డిని నియమిస్తూ కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన కళాశాల చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు.

పలువురికి దళితరత్న అవార్డులు

రాయపర్తి/కాశీబుగ్గ, ఏప్రిల్ 15: మండలంలోని పలు గ్రామాలకు చెందిన దళిత సామాజిక సేవా కార్యకర్తలు సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో దళితరత్న అవార్డులు అందుకున్నారు. కొన్నేళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న వీరిని అంబేద్కర్ ఉత్సవాల కమిటీ గుర్తించి ఈ అవార్డులు అందజేసినట్లు అవార్డు గ్రహీతలు తెలిపారు. ఊకల్ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి పోలెపాక భిక్షపతి, మైలారం గ్రామానికి చెందిన ప్రజా సంక్షేమ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గబ్బెట బాబు అలియాస్ గబ్బెట బాబూరావు, మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయిత సంపత్‌కుమార్ దళితరత్న అవార్డులు అందుకున్నారు. వీరిని మంగళవారం దళిత సంఘాల నేతలు సత్కరించారు. అలాగే, కాశీబుగ్గ 18వ డివిజన్ క్రిస్టియన్‌కాలనీకి చెందిన పోగుల సంజీవ దళితరత్న అవార్డు అందుకున్నాడు.

మీసేవ కేంద్రంలో పాము కలకలం

వరంగల్, ఏప్రిల్ 15: బల్దియా కార్యాలయ ఆవరణలోని మీసేవ కేంద్రంలో పాము కలకలం సృష్టించింది. మీసేవ కేంద్రంలోని బాత్‌రూం గోడకు ఏర్పడిన పగుళ్లలో పెద్ద పాము కనిపించడంతో సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. రెండు రోజులుగా పాము అక్కడే ఉండడంతో సిబ్బంది బాత్‌రూం గడియ పెట్టి విధులు నిర్వర్తిస్తున్నారు. పాములు పట్టే వారు వచ్చి ఎంత ప్రయత్నించినా పాము బయటకు రాలేదని సిబ్బంది తెలిపారు. మంగళవారం మేయర్ గుండు సుధారాణికి సమాచారం అందించామని పేర్కొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 18 మందికి జరిమానా

గీసుగొండ, ఏప్రిల్ 15: మండలంలోని పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు మంగళవారం వరంగల్ రెండో తరగతి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారు. న్యాయమూర్తి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు సీఐ మహేందర్ తెలిపారు.

'అంబేద్కర్ విగ్రహం పక్కన మద్యం అమ్మకాలు నిలిపివేయాలి'

నల్లబెల్లి, ఏప్రిల్: మండలంలోని మేడిపల్లి కూడలిలో అంబేద్కర్ విగ్రహం పక్కన చికెన్, మద్యం అమ్మకాలు నిలిపివేయాలని కోరుతూ దళిత సంఘాల నాయకులు నర్సంపేట ఎక్సైజ్‌శాఖ సీఐ నరేశ్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మామిడిపెల్లి సంపత్, మంద నరేశ్, కుమారస్వామి, పరికి రత్నం, మంద రాజు, చింటు, రామ్, నాగరాజు ఉన్నారు.

పైడిపల్లిలో డంపింగ్ యార్డు ఎత్తివేయాలి

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ చెత్త వాహనాలను అడ్డుకున్న పైడిపల్లి వాసులు

చెత్త వాహనాలను అడ్డుకుంటున్న పైడిపల్లి వాసులు

కాశీబుగ్గ, ఏప్రిల్ 15: గ్రేటర్ వరంగల్‌లోని 3వ డివిజన్ పైడిపల్లి సర్దార్‌పేటలో వెంటనే డంపింగ్ యార్డు తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. మంగళవారం యార్డు వద్దకు మున్సిపాల్ కార్పొరేషన్‌కు సంబంధించిన చెత్త వాహనాలు చేరుకోవడంతో స్థానికులు పెద్ద ఎత్తున చేరి అడ్డుకున్నారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. 2017లో అప్పటి కలెక్టర్ అమ్రపాలి పైడిపల్లి సర్దార్‌పేట్‌లోని ప్రభుత్వ భూమిలో పెద్దపెద్ద గుంతల్లో బల్దియా చెత్తతో నింపేందుకు కేటాయించింది. అప్పుడు స్థానికులు, రైతులు వ్యతిరేకించగా విరమించుకున్నారు. కొందరు వ్యాపారులు మొరం కోసం ప్రభుత్వ స్థలంలో తవ్వకాలు చేపట్టగా గుంతలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అదే స్థలంలో చెత్త వేసేందుకు బల్దియా వాహనాలు రావడంతో అడ్డుకున్నారు. డంపింగ్‌యార్డు వల్ల చుట్టుపక్కల గ్రామాల్లో వాతావరణ కలుషితం అవుతున్నదని తెలిపారు. నిత్యం దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఈ సందర్భంగా 3, 14వ డివిజన్లకు చెందిన వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు ఏకమై డంపింగ్‌యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తున్నాయి. అవసరమైతే సమష్టి కృషితో రాజకీయ పార్టీలకతీతంగా ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నారు.

డీఈవో వింత చేష్టలకు ఎయిడెడ్ టీచర్లు బలి

నెలవారీ జీతంలో ఇన్‌కమ్ ట్యాక్స్ కట్

గిర్మాజీపేట, ఏప్రిల్ 15: డీఈవో అవలంబిస్తున్న వింత చేష్టలకు ఎయిడెడ్ టీచర్లు బలవుతున్నారని ఎయిడెడ్ టీచర్ల యూనియన్ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. యూనియన్ నాయకుల కథనం ప్రకారం.. గతేడాది ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇన్‌కమ్ టాక్స్ 2026 మార్చిలో చెల్లించాల్సి ఉంది. అయితే, ఎక్కడా లేనివిధంగా తన ఇష్టారీతిన పాఠశాల కరస్పాండెంట్లు, టీచర్లకు తెలియకుండా నెలవారీ జీతంలో ఇన్‌కమ్ టాక్స్ కట్ చేయడం విస్మయం కలిగించిందని యూనియన్ నాయకులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా.. గత నెలలో ఉద్యోగ విరమణ పొందిన టీచర్ల జీతాల్లో నుంచి ఇన్‌కమ్ టాక్స్ డబ్బులు చెల్లించడం హేయమని రిటైర్డ్ టీచర్లు డీఈవో తీరుపై మండిపడ్డారు.

వచ్చే జూన్‌లో రిటైర్డ్ అయ్యే ఉపాధ్యాయులు ఇరవై మంది ఉన్నారని, ఇప్పుడు నెల నెలా తమ జీతాల్లో నుంచి ఇన్‌కమ్ టాక్స్ కట్ చేస్తే అవి తమకెప్పుడు చెల్లిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదని దుయ్యబట్టారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జీతం నుంచి కట్ చేయడంపై డీఈవోను కలిసి అడగనున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

చాక్లెట్ కోసం వెళ్తే.. ప్రాణం పోయింది

- బాలుడిని ఢీకొట్టిన టిప్పర్
- తల పగిలి ఘటనా స్థలంలోనే మృతి

అనిల్(ఫైల్)

చెన్నారావుపేట, ఏప్రిల్ 15: చాక్లెట్ కోసం వెళ్లిన ఓ బాలుడు రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఈ హృదయవిదారక ఘటన మండలంలోని పుల్లాయబోడుతండాలో మంగళవారం జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. తండాకు చెందిన భూక్యా పద్మ-వెంకన్న దంపతులకు కూతురు రాజేశ్వరి, కుమారుడు అనిల్(10) ఉన్నారు. అనిల్ గూడూరు మండలం అయోధ్యపురంలోని ప్రభుత్వ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం స్కూల్ నుంచి వచ్చిన అనిల్ ఇంటి సమీపంలోని కిరాణా షాపులో చాక్లెట్ కొనుగోలు చేసేందుకు రోడ్డు దాటుతున్నాడు. గూడూరు నుంచి నెక్కొండ వైపు వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టింది. మొదట టిప్పర్ కింద పడిన బాలుడు గాయాలతో తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అంతలోనే డ్రైవర్ టిప్పర్‌ను ముందుకు తీయగా వెనుక టైర్లు బాలుడి తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కొడుకు విగతజీవిగా మారడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. బాలుడి మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎస్సై రాజేశ్‌రెడ్డి దర్యాప్తు చేపట్టారు.

నేడు బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ క్యాంపు

వరంగల్, ఏప్రిల్ 15: నగరంలోని బీఎస్ఎన్ఎల్ భవన్‌లో బుధవారం కస్టమర్ సర్వీస్ క్యాంపు నిర్వహించనున్నట్లు డీజీఎం విజయభాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 5 గంటల వరకు బీఎస్ఎన్ఎల్ వివిధ సర్వీసు సమస్యలను కస్టమర్ సర్వీస్ క్యాంపులో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కస్టమర్ సర్వీస్ క్యాంపును వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రెండో రోజుకు చేరిన జర్నలిస్టుల దీక్షలు

దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకురాలు హరిరమాదేవి

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 15: తూర్పు జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరాయి. ముందుగా జర్నలిస్టులు భద్రకాళీ అమ్మవారికి వినతిపత్రం అందజేసి, దేశాయిపేట లక్ష్మీ మెగా టౌన్‌షిప్‌లోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద దీక్షలు చేపట్టారు. అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించే వరకూ నిరాహార దీక్షలు కొనసాగిస్తామని జర్నలిస్టుల సంఘం నేతలు స్పష్టం చేశారు. దీక్షలకు అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు డాక్టర్ హరిరమాదేవి, సీపీఎం కాశీబుగ్గ కార్యదర్శి మహ్మద్ బషీర్ అహ్మద్, సీపీఐ తరపున మేకల రవి మద్దతు ప్రకటించారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తే కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.

నర్సంపేట: ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, గుడిసె వాసులు

'ర్యాలీని విజయవంతం చేయాలి'

నర్సంపేట, ఏప్రిల్ 15: గుడిసె వాసుల హక్కుల సాధన కోసం ఈ నెల 21న నిర్వహించనున్న కలెక్టర్ కార్యాలయ ప్రజా ప్రదర్శన ర్యాలీని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి కల్లెపల్లి ప్రణయ్‌దీప్ పిలుపుచ్చారు. పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెస్పీ, డీబీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల వద్ద మంగళవారం ఆయన మాట్లాడారు. గుడిసె వాసులకు ప్రభుత్వం పట్టాలు అందించి ఆదుకోవాలని కోరారు. అనంతరం ర్యాలీని విజయవంతం చేస్తామని గుడిసె వాసులు ప్రతిజ్ఞ చేశారు.

దెబ్బతిన్న పంటల